# విశ్వ వివేచన

## చైతన్య పరిణామ చరిత్ర



శేషేంద్ర

शेषेन्द्र

Seshendra

# విశ్వ వివేచన

## చైతన్య పరిణామ చరిత్ర

❖

గుంటూరు శేషేంద్ర శర్మ

❖

Seshendra:visionary poet of the millennium

http://seshendrasharma.weebly.com

Gunturu Seshendra Sharma
Memorial Trust
Hyderabad, A.P., India.

*Viswa Vivechana*
*Telugu Essays*

*Author : Seshendra Sharma*

*Price :* Rs. 100/-

*Published :* 30th May, 2012

© G. Satyaki
S/o G. Seshendra Sharma
32 Janata Flats, Kanti Shikara Complex,
Punjagutta, Hyderabad - 82.
saatyaki@gmail.com

*Copies available at :*

Visalandhra Publishing House
and all Branches

Prajasakti Book House
Chikkadapally, Hyderabad

Disa Pustaka Kendram,
Chikkadapally, Hyderabad

Navodaya Book House
3-3-865, Opp. Arya Samaj
Kachiguda, Hyderabad

Navayuga Book House
Koti, Hyderabad

*Printed at :*
Sphoorthi Digital Graphics
Hyderabad.

# విషయ సూచి


1. Gunturu Seshendra Sharma an extraordinary Poet-Scholar............5

   The Hindu 1-6-2007.

2. సంస్మరణ: వీక్షణం (వీక్లీ) 6
3. శేషేంద్ర ఒక ఉపస్తార.....డా. బన్న అయిలయ్య 7
4. కాలాన్ని కవిత్వీకరించిన శేషేంద్ర......డా. వెనిగళ్ళ రాంబాబు 19
3. "నేను" ఎవరు 25

   (మనిషి, సృష్టి ఏమిటి అని విచారించడం,

   తన భుజం మీద తానే ఎక్కడానికి ప్రయత్నించడం)

4. ఇంద్రియాలు-మానవ విజ్ఞానము 31
5. విశ్వంలో దిక్కులు లేవు 37
6. నక్షత్రాలు: వాటి పరిభ్రమణాలు 40
7. నక్షత్రాలు ఎందుకు రాలిపోవు? నక్షత్రాలకు గమనం ఎట్లా వచ్చింది. 42
8. నక్షత్ర - సంచార కేంద్రాలు: తద్భవశక్తులు 46
9. విశ్వరూపము: విశ్వారంభము: ఆదిశక్తి అర్థనారీశ్వరి 48
10. ఎలక్ట్రాన్లు ప్రోటాన్ల జననం 51
11. విశ్వభ్రమణ కారణం ఆదిశక్తి 53
12. భ్రమణము-సంకోచ వ్యాకోచాలు నక్షత్ర ఉచ్ఛ్వాస నిశ్వాసాలు 54
13. నక్షత్రకాంతి మర్మమేమిటి? 60

    అణు నిర్మాణము-సృష్టిలో వివిధ వస్తువులు-వాటి ధర్మాలు

14. నక్షత్రాల్లో అణుకేంద్ర భేదనము - సూర్యుడు 70
15. ఉష్ణోగ్రతను బట్టి నక్షత్ర తరగతులు; నక్షత్ర జనన మరణాలు 74
16. నక్షత్రాలు బ్రద్దలౌతాయా? 77
17. విశ్వవ్యాకోచం 83
18. విశ్వనిర్మాణంలో ఆధ్యాత్మిక భాగం 92
19. పర్యవసానం 94
20. ప్రశ్నాధ్యాయం 99

# “నేను” ఎవరు-

**(మనిషి, సృష్టి ఏమిటి అని విచారించడం తన భుజంమీద తానే ఎక్కడానికి ప్రయత్నించడం)**

* * *

నిర్మలమైన ఆకాశపు నీలి బాటల్లో పూలుపూచినట్లు నలుదెసలా విరిసిన తారకలు మనస్సుకు అవ్యక్తానందాన్ని కలిగిస్తాయి. ఒక నవ చంద్రికా మోహన నిశా సమయంలో ఆకాశం క్రింద హాయిగా పరుండి మృదుమధురోహల్లో మగ్నమై ఈ చంద్రుడు, ఈ తారలు, ఈ వెండి జలతారు ముసుగులో వెలిసిన ఈ నిశాసుందరి, మన అందరి ఆనందం కోసమే సృష్టించబడిందని పరవశులమవుతుంటాము. వాటికి దుమువులు చేర్చి కవులు చిత్ర విచిత్ర రచనా వ్యాపారాలు సాగిస్తారు. విరహిణులు ఉపాలంబిస్తారు. ఈ మనః ప్రవృత్తులనీ భ్రమ అనకపోతే ఏమంటాము. దూరపు కొండల్లా చిత్ర విచిత్రాలుగా కనుపించే ఈ చంద్ర తారకల్ను సమీపించి చూస్తే, లేక బుద్ధిబలంతో తెలుసుకుంటే ఈ ఆహ్లాదము ఈ కవిత్వము ఈ ఉపాలంబన మొదలైన రూపాలతో మనల్ని ముసురుకునే భ్రమ భగ్నమై నగ్న సత్యం భీకర స్వరూపంతో గోచరిస్తుంది. దురూహ్యమైన పరిమాణాలు, అగణ్య మైన దూరాలు, ఆనందమైన కాలాలు, కలిగిన అగ్ని జ్వాలలుమిసే ఆ భయకంర గోళాలను నీలి బాటలో కుసుమించిన పూలని ముద్దుబెట్టుకోబోయే వాళ్ళని ఏ మనాలి? దురవగాహమైన ఆ నక్షత్రాలని సమీ పించడానికి ప్రయత్నించే మన ఊహా విహంగమే గందరగోళంలో చిక్కి వేడెక్కి రామాయణంలో సంపాతిలా కూలి పోతుంది.

కానీ ఎంత దురవగాహమైనప్పటికీ సృష్టిలో బుద్ధీంద్రియం వికసించిన నాటినుంచీ ఆది అనేక సృష్టి చిత్రాలపై ప్రసరించి వాటిని గూర్చి కుతూహలంతో విచారిస్తూ ఉంది. మానవుడు తన పరిసరాలైన సాంద్రారణ్యాలు, అంధకారము, భీకర మృగాలు, కఠోర ధ్వనులు, కాలమేఘాలు పరవళ్ళు త్రొక్కే ఆకాశమండలమూ, సూర్యచంద్రాది గ్రహతారకలు ఇవన్నీ చూచి భయాశ్చర్య సంభ్రమాలకులోనై అతని మనస్సులో కుతూహలం రేకెత్తింది. అదే మానవుడి బహిర్విశ్వవిజ్ఞానానికి అంకురార్పణ అయి ఉంటుంది. నక్షత్ర గమనాలు పరిశీలిస్తూ ఉంటాడు. ఈ ఆకాశమేమిటి ? అని విచారం

సాగగా సాగగా కాలము, అనంతము, అణువు, అనే వివిధ ప్రశ్నలుదయించి ఉంటాయి. అక్కడినించి విశ్వసృష్టి కారణమేమిటి ? అనే ప్రశ్న వచ్చి ఉంటుంది ? ఈ నక్షత్రాలు, ఈ కొండలు, ఈ నదులు, ఈ అడవులు, ఈ సముద్రాలు, ఈ చెట్లు, ఈ మృగాలు, ఈ మనుష్యులు ఈ చరాచర విశ్వం ఈ విచిత్ర చిత్రం ఎట్లా ఎందుకు ఉద్భవించింది? అని మానవ మనస్సు అన్వేషించ సాగింది.

ఈనాడు మనకు లభించే విజ్ఞానాన్ని బట్టి మన భూమి నక్షత్రాల్లో ఒకటనీ అట్లాంటి ఈ భూమినుంచే కొన్ని అనుకూల శీతోష్ణ వాతావరణ పరిస్థితుల్లో జీవం భూమి మీద ఉదయించిందనీ, ప్రాథమిక జీవరూపాలు పరిణామ క్రమంలో మానవుడుగా రూపొందాయనీ విదితం. ఆ మానవుడే కృషిచేత మృగ లక్షణాల దశనించి క్రమంగా సంస్కార సంపన్నత గడించుకొన్నాడు. నాగరకుడయ్యాడు, బౌద్ధిక జీవి అయ్యాడు. అందుచేత మానవుడు కూడా చెట్లు చేమల్లాగే సృష్టిలో ఒక భాగం. కానీ సృష్టిలో ఒక భాగమే అయినప్పటికీ మానవుడు సృష్టిని గూర్చి సృష్టికారణాన్ని గూర్చి విచారించడం అనేది తన భుజం మీద తానే ఎక్కడానికి చేసే ప్రయత్నం లాంటిది. కాని మానవుడు ఈ విచిత్రాన్నే సాధిస్తున్నాడు. మానవ మనస్సెంతో అద్భుతమయిందిః నక్షత్రోదయంతో ప్రారంభమయిన సృష్టి మత్స్యమృగ మానవాది పరిణామాన్ని పొందుతూ మానవదశలో ఆత్మ బోధను పొందిందని చెప్ప వచ్చును. మరొక్క అడుగు ముందుకు పోతే మానవుడి విషయంలో అద్వైతశాస్త్రం చెప్పే స్వస్వరూప సాక్షాత్కారం మానవుడిద్వారా సృష్టియే పొందుతూ ఉందన్నమాట. సృష్టి తనను తానే విమర్శించు కొంటూంది. తనని తానే అన్వేషించు కుంటూంది. చివరకు అంతర్ముఖత్వాన్ని పొందిందన్నమాట. మానవుడు ఉదయించే వరకూ సృష్టి ఒకతీరు, మానవుడు ఉదయించిన తర్వాత సృష్టి మరొక తీరు. మానవ పూర్వసృష్టి అప్రబుద్ధము. మానవానంతర సృష్టి ప్రబుద్ధము.

సృష్టి పరిణామ పరాకాష్ఠగా మానవుడు వచ్చాడన వచ్చును. మానవ విశిష్టతకు కారణమయిన మనస్సు సృష్టి పరిణామపు పరిణత దశలో అంటే అత్యున్నత దశలో మానవుడిలో ప్రస్ఫుట రూపం ధరించింది. అది సృష్టికి మకుటాయమానం అనవచ్చును. కానీ అది సృష్టికే మూలమేమో? మానవుడిలో ప్రస్ఫుట రూపం పొందిన మనస్సు మానవుడిలాగే పరిణామ ఫలితం అయి ఉండాలిగదా? మానవుడి పూర్వ దశల్లో అంటే

జలచర వనచరాది దశల్లో తత్పూర్వం చెట్లు చేమల్లో యింకా పూర్వదశ అయిన అంటే జీవపదార్థానికంతటికీ పూర్వ దశ అయిన నిర్జీవ పదార్థంలో ఆ 'మనస్సు' అనేది ఏదో ఒక రూపంతో ఉండాలి గదా? మానవుడిలో ఉన్నంత ప్రస్ఫుటంగా లేకపోవచ్చును. ఈ పంథాలోనే విచారిస్తూ పోతే మనస్సు సృష్టికి మూలమని తేలుతుంది.

ఎట్లాగంటే – సృష్టి చరాచరాత్మకము. జీవ నిర్జీవాత్మక మంటే ఈ సందర్భానికి బాగుంటుంది. నిజంగా నిర్జీవపదార్థానికి జీవపదార్థానికీ భేదం లేదని నేడు శాస్త్రజ్ఞులచేత సిద్ధాంతీకరింపబడింది. ఆ సంగతి స్థలాంతరాన విపులంగా చర్చిస్తాను. జీవ పదార్థాల్లోని చైతన్యం నిర్జీవ పదార్థాల్లో మరొక ప్రాథమిక రూపంలో ఉంది. అణువులోని ప్రొటాన్ల చుట్టూ ఎలెక్ట్రాన్లు పరిభ్రమిస్తూ ఉండటమే అణువులో ఉన్న చైతన్య రూపము. అదే అణు మనస్సు. నక్షత్రాలు తమ చుట్టూ తాము తిరుగుతూ ఉండడమే నక్షత్రంలోని చైతన్యం. అదే నక్షత్రమనస్సు. నక్షత్రభ్రమణం నక్షత్రాలు ఎలెక్ట్రాన్లు నుంచి రూపొందినప్పుడు సంభవించింది. ఎలెక్ట్రాన్ల భ్రమణమే నక్షత్రాలకు సంక్రమించింది. భ్రమణ రూపంగా ఉన్న ఈ చైతన్యమే ఒక్క జీవాణువు కలిగిన ప్రాథమిక జీవరూపంలో (unicellular organism) ప్రారంభించి జల చరాల్లోనూ వనచరాల్లోనూ, క్రమంగా మనష్యుల్లోనూ క్రమాభివృద్ధి పొంది మనుష్యుల్లో సుస్పష్టంగా మరో రూపంతో ప్రకాశించింది. ఒక చెట్టుకో లేక తీగెకో ఎండ తగులనీకుండా ఏదైనా అడ్డుపెడితే, ఆ చెట్టు ఎండ కోసం ప్రక్కకు తొలిగిపోతుంది. అట్లా తొలిగిపోవడంలో ప్రక్కకు తొలిగిపోవాలి అనే సంకల్పం ఆ చెట్టుకున్నట్లు స్పష్టమవుతూ ఉంది. అట్లాగే ఒక చీమకు ఏదైనా అడ్డుపెడితే అదికూడ తొలిగిపోతుంది. అంటే దానికీ సంకల్పం ఉంది. కానీ చైతన్యం చెట్లలో కంటే చీమలలో అభివృద్ధి పొందిన రూపంలో ఉంది. వాటి అవయవ నిర్మాణాలూ ఆ నిర్మాణాల చర్యలు మొదలైన శారీరిక స్వరూప స్వభావాలు కూడా తదనుగుణంగా మార్పుచెందాయి. చీమల్లో మానవుడికున్నన్ని భావవిశేషాలు లేక పోవచ్చును. కానీ భయము, క్రమ ప్రీతి మొదలైన ఒకటి రెండు భావాలు దానిలో ఉన్నాయి. అట్లాగే ప్రాణి, పరిణామ క్రమంలో అభివృద్ధి పొందే కొలదీ చైతన్యం మరింత స్ఫుటమై ఎక్కువ భావాలకు తావలమై విస్తృతమవుతూఉంది. మృగాలకు చీమల కంటె, అంటే స్వల్ప ప్రాణులకంటె ఎక్కువ ప్రస్ఫుటమైన మనస్సు ఉంది, అది ఎక్కువ భావాల

నెరుగును–ప్రేమ, విశ్వాసము, జిత్తులు మొదలైనవి. ఇక మానవుడి విషయం చెప్పనక్కరలేదు.

ఈ విధంగా మనస్సు (లేక సంకల్పం) సృష్ట్యాదినుంచీ ఉంది. అయితే అది సృష్టికి ఎట్లా మూలమో విచారించాలి. భూగోళావతరణంలో ఒక దశలో సంభవించిన అనేక కల్లోలాల్లో కొన్ని సముద్రాలే ఎండి పోవడం జరిగింది. అప్పటి కున్న జలచరాలు గత్యంతరం లేక కొల్లలు కొల్లలుగా మరణిస్తున్నాయి. కానీ వాటికి "చనిపోగూడదు ఎట్లాగైనా బ్రతకాలి" అనే దృఢసంకల్పం ఉండడం చేతనే సముద్రాలెండి ఏర్పడిన భూభాగం మీద సైతము జీవించడానికనువుగా శరీరం మారింది. అట్లాంటి మార్పుకు నిలిచినవే జీవించాయి. ఆవే కూర్మ వరాహాది రూపాలుగా క్రమపరిణామం పొందాయి. ఇదే సృష్టిలో పరిణామ సిద్ధాంతము. దీన్ని బట్టి, "ఎట్లాగయినా నిలవాలి" అనే సంకల్పమే సృష్టి అభివృద్ధికి, పరిణామ విస్తృతికి మూలాధార మయినదని విశదమవుతూ ఉందా లేదా? ఈ సంకల్పమే మనస్సు అన్నాము. అందుచేత మనస్సు సృష్టి పరిణామ ఫలితమే కాక సృష్టికి మూలాధారమని కూడా అనుకోవాలి.

ఈ సంకల్పాన్నే ప్రాచీన భారతీయ తత్త్వవేత్తలు కూడా గుర్తించారు. ఇది సృష్టి యొక్క అతిప్రాథమికదశ నుంచి ఉన్నట్లుగా వారు అర్థం చేసుకున్నారు. పాశ్చాత్య ఆధిభౌతికవాది అయిన హెగెల్ కూడా ఇలా అన్నాడు,*"I explicitly stated that I conceived the elementary physical qualities of sensation and will which may be attributed to atoms to be unconscious just as unconscious as the elementary memory which is common with the distinguished psychologist Edward Hering, consider to be common function of all organized matter or more correctly the living substance" ("The Riddle of the universe": Hegel)*

**తాత్పర్యం:** అణువులకు కూడా చైతన్యము, సంకల్పము అనే ప్రాథమిక భౌతిక గుణాలున్నాయి. అయితే అవి అణువులో మూర్ధన్యంగా ఉన్నాయి. ఈ చైతన్యం, వృక్షాలుగానీ, పక్షులుగాని, మృగాలుగాని, మానవులుగాని, సమస్త జీవ పదార్థానికీ ఉంది. అట్లాంటి జీవపదార్థంలోని చైతన్యం యొక్క ప్రాథమిక మూర్ధన్య రూపమూ నిర్జీవ పదార్థ అణువుల్లోని చైతన్య రూపమూ ఒకటే". ఈ విధంగా పాశ్చాత్య తత్త్వజ్ఞులు కూడా సృష్టి యొక్క పురాతన దశనుంచీ మనస్సు అనేది ఉందని గుర్తించారు. మన భారతీయ తత్త్వవేత్తలు కూడా మనస్సు యొక్క ప్రాచీనతను ఒప్పుకున్నారు. అయితే

వారి వివేచనానైశిత్యం ఇంకా తీవ్రంగా సాగి ఆ మనస్సుకు మూలాన్ని కూడా కనిపెట్టారు.

సత్త్వరజస్తమస్సులనే గుణత్రయంలో సత్త్వగుణం మనస్సుకు జన్మస్థానమని నిర్ణయించారు. మనస్సుకు సత్త్వగుణంలాగే బుద్ధీంద్రియ కర్మేంద్రియాలు రజస్సునుంచీ, పృథివ్యాదిభూతపంచకమూ, శబ్దస్పర్శాది గుణపంచకమూ తమస్సునుంచీ ఉద్భవించినట్లు కనుగొన్నారు. అంతటితో ఆగక ఈ గుణత్రయానికి అహంకారం మూలమనీ, అహంకారము ప్రకృతి మహత్తులనుంచీ ఉద్భవించాయనీ సిద్ధాంతం చేశారు. అంటే ఆధునిక పాశ్చాత్య విజ్ఞానం జీవపదార్థానికి పూర్వంఉన్న నిర్జీవ పదార్థంలో కూడా జీవం ఉందనీ, ప్రాథమిక పదార్థంలో సృష్టికి మూలభూతమైన సంకల్పం ఉందనీ అన్నంతవరకే వెళ్ళగా, అంటే సృష్టియొక్క భౌతిక సరిహద్దులు దాటి ఆధిభౌతిక భాగపు ముఖద్వారం వరకే వెళ్ళగా, మన వారు సంకల్పాన్ని కూడా దాటి అంటే ముఖద్వారాన్ని ప్రవేశించి అనేక కక్ష్యలుదాటి "దాపలమందార వనాంతరస్థితసరః ప్రాంతేందు కాంతో పలోత్పల పర్యంక రమావినోదియగు ఆపన్న ప్రసన్నుండు...." అన్నంతరకూ వెళ్ళారు. అహంకారమన్నారు. అదన్నారు ఇదన్నారు. చివరకు సర్వసృష్టికి మూల కారణము ప్రకృతి పురుషులన్నారు. భారతీయ తత్త్వ విద్యాప్రాగల్భ్యమంతా ఈ రెంటి మీదనే కేంద్రీకృతం అయిఉంది. షడ్దర్శనాలని ఆరు భిన్నాభిప్రాయాలూ ఈ రెంటి మీదనే రూపొందాయి. ఈ రెంటిని గురించి జరిగిన మేధస్సన్నికర్షణ ఫలితమైన దర్శన రూప విజ్ఞానమే బ్రహ్మవిద్యకు పరాకాష్ఠ. ముందు వివరించిన సృష్టి ఆధిభౌతిక పరిణామక్రమమే ఇంచుమించు అన్ని పురాణాల్లోనూ ప్రపంచితమయి ఉంది. ఉదా: విష్ణుపురాణంలో (తెలుగు అనువాదం ప్రథమ ఆశ్వాసం) పృథివ్యప్తేజోవాయు రాకాశంబులను భూత పంచకంబును, శబ్దస్పర్శరూపరసగంధంబులను గుణ పంచకంబును, త్వక్చక్షుః శ్రోత్రజిహ్వ ఘ్రాణంబులను బుద్ధీంద్రియ  పంచకంబును వాక్పాణిపాద పాయూపస్థలను కర్మేంద్రియ పంచకంబును మనోబుద్ధ్యహంకారంబుల తోడ రాజస తామస సాత్త్విక గుణోద్రిక్తంబుగా సృష్టివిస్తరిల్లె"– అని వర్ణింపబడింది.

చివరకు ఈ విస్తారవిచార సారాంశ మేమిటంటే అణువులో ఉన్న భ్రమణరూపమే పరిణామ క్రమములో మానవుడి యందున్న "నేను" అనే రూపాన్ని ధరించింది. అయితే ఈ "నేను" అనేది శరీరానికంటే భిన్నమైనదా అంటే ముందు జరిపిన విచారణ ఫలితంగా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2255**

* * *